క్లుప్తంగా

గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగు పరచండి

నింద్ర: వర్షాకాలం కారణంగా ప్రజలు అతిసారం, జ్వరాలు ప్రబలకుండా గ్రామల్లో పారిశుధ్యం మెరుగుకు పరిచేందుకు పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ అరుణ ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించి ఆమె మాట్లాడారు. గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంకులు క్లోరినేషన్ చేసి నీరు సరఫరా చేయాలన్నారు. గ్రామస్తులు తమ నివాస ప్రాంతాలు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలన్నారు.

బాధితులను ఆదుకునేందుకు మేము సైతం



విరాళాలు సేకరిస్తున్న విద్యార్థులు

కార్వేటినగరం: విజయవాడలో బుడమేరు బాధితులను ఆదుకోవడానికి శ్రీలక్ష్మీనరసింహ పాఠశాల చిన్నారులు మేము సైతం అంటూ బుధవారం మండల కేంద్రంలో విరాళాలు సేకరించారు. పిల్లలు మాట్లాడుతూ హృదయాన్ని కలచి వేసే విధంగా బుడమేరు ఉప్పొంగి పట్టణంలో విలయతాండవం చేయడంతో దిక్కుతోచని పరిస్థితిలో నిర్వాసితులుగా నిలిచినవారి ఆదుకోవడానికి ప్రతిఒక్కరూ ఆర్థిక సాయాన్ని అందించాలని కోరారు. ఇందులో భాగంగా స్థానిక కార్యాలయాలు, వ్యాపార వేత్తలు, దుకాణాల వద్ద విరాళాలు వసూలు చేశారు. చిన్నారుల సేవలను గుర్తించిన పలువురు వారిని అభినందిస్తూ వారికి ఆర్థిక సాయాన్ని అందించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో నాణ్యత పాటించాలి



ఇంజినీర్ అసిస్టెంట్‌తో మాట్లాడుతున్న ఎంపీడీఓ

పాలసముద్రం: ఉపాధి పనుల్లో నాణ్యత పాటించాలి చేయాలని ఎంపీడీఓ రామనాథ రెడ్డి తెలిపారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఏపీఓ మార్గె సమక్షంలో ఉపాధి సిబ్బందికి, ఇంజినీర్ అసిస్టెంట్లకు సమీక్ష నిర్వహించారు. ఎంపీడీఓ రామ నాథరెడ్డి మాట్లాడుతూ గతంలో మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రస్తుత వర్షాకాలంలో పండ్లతోట పెంపకంపై శ్రద్ధపెట్టాలన్నారు.

నిర్ణీత గడువులోపు పూర్తిచేయాలి



హౌసింగ్ కాలనీలో పరిశీలిస్తున్న ఎంపీడీఓ

గంగాధర నెల్లూరు: ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఇన్చార్జ్ ఎంపీడీవో రాఘవేంద్ర రాజు లబ్ధిదారులను కోరారు. మండలంలోని వేపంజేరి పంచాయతీలో నూతనంగా నిర్మిస్తున్న జిల్లా సముదాయాన్ని పరిశీలించి ఇప్పటివరకు పూర్తి చేయని లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించి పూర్తిచేయాలని కోరారు. అసిస్టెంట్ ఇంజినీర్ దాము, పంచాయతీ సిబ్బంది, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

కాడెద్దులు కరువై.. జీవనోపాధి బరువై..

- కనుమరుగుతున్న కులవృత్తులు
- అంతరించిపోతున్న నాడాల పనులు



కాడెద్దులకు నాడాలను బిగిస్తున్న ఆచారి

పాలసముద్రం: కాడెద్దులు కరువవడంతో పలువురికి జీవనోపాధి కరువైంది. గతంలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండితే రైతులతో గంగాధరనెల్లూరు నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో వివిధ జాతుల కుటుంబాలు ఆనందంగా గడిపేవి. అయితే ప్రస్తుతం వ్యవసాయం తీవ్రంగా నష్టాలు మిగులుస్తుండడంతో రైతులు వలసబాట పట్టారు. దీంతో కాడెద్దులు కబేళాలకు తరలుతున్నాయి. ఈనేపథ్యంలో కంసల కులవృత్తిదారులు పూట గడవక ఇబ్బంది పడుతున్నారు. ఈ కులానికి చెందిన వారు గ్రామాల్లో కొలిమి ఏర్పాటు చేసుకుని ఇనుపముడి సరుకును తెచ్చి రైతుల వ్యవసాయ పనులకు అవసరమయ్యే సామగ్రిని తీర్చిదిద్దుతుంటారు. అలాగే నాడాలను తయారుచేసి ఎద్దుల కాళ్లకు కొడుతుంటారు. ఈ విధంగా గంగాధరనెల్లూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కంసల కులస్తులు పనులు కరువై, జీవనోపాధి బరువై, పొట్టకూటి కోసం, ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లి నచ్చిన పనులు చేసుకుంటూ బతుకుతున్నారు. కొన్ని కంసల కుటుంబాలు ఇప్పటికీ ఈ కంసల పనులు చేసుకుంటూ జీవిస్తున్నాయి. గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో 570 కంసల కుటుంబాల వారు తమ కులవృత్తినే నమ్ముకుని బతుకుతున్నారు. బలిజకండ్రిగ గ్రామానికి చెందిన రాధ ఆచారి మాట్లాడుతూ తాము పడుతున్న ఇబ్బందులను నివేదించాడు.

50 ఏళ్ల నుంచి..

50 ఏళ్ల నుంచి తమ కుటుంబం కంసల పనులపై ఆధారపడి బతుకుతోందని తెలిపాడు. అయితే కొన్ని సంవత్సరాలుగా కరువు పరిస్థితులతో బావులన్నీ ఎండిపోయి, భూగర్భజలాలు అడుగంటి పోయాయన్నారు. బోర్లలో నీరురాక రైతులంతా గ్రామలు వదలి వలసలు వెళ్లి బతకాల్సి వచ్చిందన్నాడు. పదిహేనేళ్ల కిందట గ్రామాల్లో విరివిగా వ్యవసాయ పనులు చేసేవాళ్లని, ప్రతి కుటుంబానికి కాడెద్దులు ఉండేవని, రూ.40 ధరతో రోజూ పది నుంచి ఇరవై జతల ఎద్దులకు నాడాలను బిగించేవాడినని చెప్పారు. ముఖ్యంగా బురదమడిలో సేద్యం పనులకు, ఎద్దుల కాళ్లు మెతువులు పడకుండా నాడాలు (లాలాలు) ఉపయోగపడేవన్నాడు. ప్రస్తుతం నీళ్లలేక బురదమడి సేద్యం చేసే వాళ్లే కరువయ్యారు. దీనికితోడు గ్రాసం లేక గ్రామానికి రెండు, మూడు జతల ఎద్దులు మాత్రమే ఉన్నాయన్నాడు.

అంతరించి పోతున్న కులవృత్తి



మా ముత్తాతల కాలం నుంచి మా కుటుంబ సభ్యులు ఈ కంసల పనులు చేస్తున్నారు. నేను ఈ పనులు ప్రారంభించినప్పుడు 50 రూపాయలకే కాడెద్దులకు నాడాలను కొట్టేవాడ్ని. మా కుటుంబాలన్నీ వేరే వృత్తిలోకి వెళ్లినా నేను ఈ పనినే నమ్ముకుని బతుకుతున్నా. ప్రస్తుతం వ్యవసాయ పనులు లేక కొలిమి నిలిపివేశారు. ఎద్దులు లేక సంవత్సరానికోసారి లాలేలను కొట్టడానికి ఎవరైనా పిలుస్తారు. ప్రస్తుతం రూ.500 తీసుకుంటూ పని చేస్తున్నా. భవిష్యత్తులో తమ కులవృత్తి అంతరించి పోతుంది.

– రాధ ఆచ్చారి. బలిజకండ్రిగ.

గంగమ్మా! దీవించమ్మా..



పుత్తూరులో కొలువైన గంగమ్మ

పుత్తూరు: గ్రామ దేవత పిడికిలి గంగమ్మ జాతర సంబరాలు అంబరాన్ని అంటాయి. బుధవారం ఉదయం 4 గంటలకు అమ్మవారి ప్రతిష్ఠాపన అనంతరం ఆనవాయితీగా కోడి, మేకపోతు, దున్నపోతులను బలిదానం చేయడంతో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారి తొలి హారతిని బెస్త సంఘ పినపెద్దకు ఇచ్చి సర్వ దర్శన భాగ్యం కల్పించారు. మధ్యాహ్నం ఒంటి గంటకు సాళ్వకం వంశస్థుల ఆధ్వర్యంలో నగరి కుంభం కార్యక్రమం వైభవంగా సాగింది. రాత్రి 8 గంటలకు పాటకచేరి అలరించింది. ఉదయం నుంచి రాత్రి వరకు అంబలి, ఇతర ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. రాత్రి 11 గంటలకు అమ్మవారికి బెస్త సంఘం ఇచ్చిన ముత్యాల హారతితో జాతర పరిసమాప్తమైంది. సాంస్కృతిక కార్యక్రమాల హోరు నడుమ అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మోరు గుంటలో నిమజ్జనం చేశారు. అమ్మవారి దర్శనార్థం చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రావడంతో పుత్తూరు జనసంద్రమైంది.

గంగమ్మకు రోజా సారె

అందరినీ చల్లగా చూడమ్మా.. గంగమ్మ తల్లీ..అంటూ ప్రార్థించినట్లు మాజీ మంత్రి ఆర్కే రోజా తెలిపారు. బుధవారం పుత్తూరులోని నాలుగు వీధుల కూడలిలోని గంగమ్మకు రోజా సారె సమర్పించి మొక్కులు చెల్లించారు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జాతర కమిటీ సభ్యులు ఆమెను సత్కరించారు. అంతకు ముందు రోజాకు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హరి, వైస్ చైర్మన్లు శంకర్, జయప్రకాష్, కౌన్సిలర్లు బాలాజీ, జయలక్ష్మి, అనిత, భానుమతి, షకీలా, పార్టీ నాయకులు మనోహర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, లారీమోహన్, రమేష్, కార్తీక్, చక్రి, చిన్నా, ప్రసాద్, సుబ్రమణ్యం, మునిరత్నం పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న మాజీ మంత్రి రోజా

హెన్రీ భాస్కర్ సేవలు చిరస్మరణీయం

పుత్తూరు: విద్యా రంగంతో పాటు గుడ్ షెఫర్డ్ హాస్పిటల్ ద్వారా పేదలకు హెన్రీ భాస్కర్ అందించిన సేవలు చిరస్మరణీయమని మాజీ మంత్రి ఆర్కే రోజా ప్రస్తుతించారు. ఇటీవల హెన్రీ భాస్కర్ అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఆయన సమాధి వద్దకు వెళ్లి రోజా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె మాట్లాడుతూ క్రిస్టియన్ మిషనరీస్ ద్వారా గుడ్ షెఫర్డ్‌ను స్థాపించి, ఎంతో మంది అనాధలకు హెన్రీ భాస్కర్ ఆశ్రయం కల్పించారని, పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు చదువు చెప్పించి వారి భవితకు బాటలు వేశారన్నారు.

పలువురిని పరామర్శించిన రోజా

రోడ్డు ప్రమాదంలో గాయపడిన, అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు పార్టీ నాయకులను ఆర్కే రోజా పరామర్శించి ధైర్యం చెప్పారు. పుత్తూరు మండలం వేపగుంటకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు జైకుమార్ దంపతులను, మాజీ సర్పంచ్ సుదర్శనంను, పుత్తూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు రమణను పరామర్శించారు. పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



హెన్రీ భాస్కర్ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి రోజా

గంగ జాతరకు ఆహ్వానం

నగరి : పట్టణంలో ఈ నెల 11న నిర్వహించనున్న గంగజాతరకు ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌ను జాతర కమిటీ సభ్యులు ఆహ్వానించారు. బుధవారం తిరుపతిలోని ఆయన నివాసానికి వెళ్లిన కమిటీ సభ్యులు జాతర ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు చిరంజీవి రెడ్డి, కృష్ణా టీకేఎం శ్రీనివాసన్, జ్యోతి నాయుడు, గుణశేఖర్, బాబురెడ్డి, శ్రీనివాసులు, కోలాబాలాజి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యా ప్రమాణాలతో ముందుకు పోదాం



సమావేశంలో మాట్లాడుతున్న డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ వేణుగోపాల్

నగరి: ఉత్తమ విద్యా ప్రమాణాలతో ముందుకు పోవాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్ అన్నారు. నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి పొందిన తరువాత బుధవారం నిర్వహించిన తొలి అకడమిక్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. కళాశాలలో అకడమిక్, పరిశోధన, పరిపాలనా రంగాలలో కళాశాల అనుసరించిన విధానాలు, కళాశాల నాక్‌లో ఎ+ గ్రేడ్ సాధించడం, స్వయం ప్రతిపత్తి పొందిన విధానాన్ని వివరించారు. అకడమిక్ కౌన్సిల్ సభ్యుడు, వాణిజ్యశాస్త్రం ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కళాశాలలో విద్యార్థులను చైతన్యవంతులను చేసి ఉన్నత స్థానాలకు చేరే దిశగా వారిని కార్యోన్ముఖులు చేయాలన్నారు. ప్రొఫెసర్ రాజేశ్వరమ్మ మాట్లాడుతూ, నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఇస్తామన్నారు. అకడమిక్ కౌన్సిల్ మెంబర్ కో–ఆర్డినేటర్ డాక్టర్ భాస్కర రాజు జాతీయ విద్యా విధానం–2020 ఉన్నత విద్యలో తీసుకొచ్చిన మార్పులను, కళాశాల స్వయం ప్రతిపత్తి పొందిన తరువాత అమలు చేయబోయే విధానాలను వివరించారు. సమావేశంలో కళాశాల ఐక్యూ కో–ఆర్డినేటర్ డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ వేణుగోపాల్, అకడమిక్ కో–ఆర్డినేటర్ డాక్టర్ మహేశ్వరి, కళాశాలలోని అన్ని విభాగాధిపతులు హాజరయ్యారు. 2024–25 విద్యా సంవత్సరంలో అమలు చేయాల్సిన వాటి గురించి చర్చించి, తీర్మానాలు చేశారు.

వరద బాధితులకు కృపాలక్ష్మి సాయం

శ్రీరంగరాజపురం: నాలుగు రోజులుగా వరద గుప్పెట్లోనే ఉన్న విజయవాడలో తాగునీరు అందక ఆకలితో అలమటిస్తున్న వరద బాధితులకు అండగా జీడీ నెల్లూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ కృపాలక్ష్మి ఆహారం ప్యాకెట్లు అందించి అండగా నిలిచారు. ఆమె మాట్లాడుతూ విజయవాడలో వరద తగ్గుముఖం పట్టేంత వరకు బాధితులకు నిత్యావసర సరుకులతోపాటు ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో సొంత నిధులతో కంటైనర్‌లో బుధవారం 3వేల మందికి ఆహారం, వాటర్ బాటిల్, పాలు, బిస్కెట్ అందించినట్లు తెలిపారు.



వరద బాధితులకు ఆహార పొట్లాలిస్తున్న కృపాలక్ష్మి

ఘనంగా శ్రీకృష్ణ జయంతి ఉత్సవాలు

వెదురుకుప్పం: మండలంలో పాతగుంటలోని శ్రీ కృష్ణ ఆలయంలో శ్రీ కృష్ణ జయంతి ఉత్సవాలలో భాగంగా తొమ్మిదవ రోజు బుధవారం పుష్పపల్లకి, తోటోత్సవం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తొలుత స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పుష్పపల్లకిలో చిత్రపటం ఉంచి మేళతాళాలు, మంగళ వాయిద్యాల హోరు నడుమ ఊరేగించారు. మహిళలు టెంకాయలు కొట్టి, కర్పూర నీరాజనాలు సమర్పించారు. అలాగే తోటోత్సవం తదుపరి ఆలయంలో ఉయ్యాలసేవ నిర్వహించారు.



స్వామి వారిని ఊరేగిస్తున్న యువత

డంపింగ్ ఇసుక సీజ్



డంపింగ్ చేసిన ఇసుకను పరిశీలిస్తున్న ఎస్‌ఐ

పాలసముద్రం: మండలంలోని బలిజకండ్రిగ సమీపంలో తమిళనాడు సరిహద్దులో డంపింగ్ చేసిన ఇసుకను బుధవారం ఎస్‌ఐ భారతి సీజ్ చేశారు. ఇసుక డంపింగ్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేశామని తెలిపారు. ఆమె మాట్లాడుతూ మండలంలో తమిళనాడుకు అక్రమంగా ఇసుక తరలిసిస్తున్నారని అందిన సమాచారం మేరకు మంగళ, బుధవారం తమిళనాడు సరిహద్దులో తమ సిబ్బందితో ఇసుక డంపింగ్ యార్డులను సీజ్ చేశామన్నారు. బలిజకండ్రిగ కల్యాణమండపం, ద్రౌపదీ దేవాలయం, సింహరాజుపురం, టీవీకండ్రిగ గ్రామంలో సమీపంలో తమిళనాడుకి తరలించేందుకు ఉంచిన ఇసుక డంపింగ్‌లను సీజ్ చేశామని చెప్పారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి



జీడీనెల్లూరు గురుకుల పాఠశాలలో మొక్కలు నాటుతున్న అధికారులు

గంగాధర నెల్లూరు: రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంపొందించి అడవులను సంరక్షించి భవిష్యత్తు తరాలకు సుస్థిర వాతావరణాన్ని కల్పించే సంకల్పంలో ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిస్తూ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వనమహోత్సవం 2024 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందని డ్వామా పీడీ రాజశేఖర్ తెలిపారు. బుధవారం ఉదయం చిత్తూరు, జీడీ నెల్లూరులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలసి పీడీ రాజశేఖర్, గురుకులాల డీసీఓ పద్మజ, ఇన్‌స్టిట్యూషనల్ ప్లాంటేషన్ కింద పండ్ల మొక్కలు, కొబ్బరి మొక్కలు నాటారు. గురుకుల ప్రిన్సిపల్ దమయంతి, ఏపీడీసుబ్రహ్మణ్యం, అదనపు ప్రోగ్రాం అధికారి శ్రీనివాసులు, జూనియర్ ఇంజినీర్ ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం



పౌష్టికాహారం అందుకున్న గర్భిణులు

పుత్తూరు: స్థానిక వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో బుధవారం వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన గర్భిణులు, వారి సహాయకులకు ×రోజా చారిటబుల్ ట్రస్ట్₹ పౌష్టికాహారాన్ని పంపిణీ చేసింది. మాజీ మంత్రి ఆర్కే రోజా తమ ట్రస్టుతో పుత్తూరు, నగరి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ వితరణ చేస్తుండటం విదితమే. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


విద్యుత్ సమస్యలు తెలపండి



మాట్లాడుతున్న ఏఈ తులసీప్రసాద్

పెనుమూరు(కార్వేటినగరం): విద్యుత్ సమస్యలను రైతులు, వినియోగదారులు ఎప్పటికప్పుడు తెలిపి సమస్యలు పరిష్కారం చేసుకోవాలని పెనుమూరు ట్రాన్స్‌కో ఏఈ తులసీప్రసాద్ కోరారు. బుధవారం ఉగ్రాణంపల్లె విద్యుత్ ఉపకేంద్రంలో రైతులకు, వినియోగదారులతో సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఏఈ మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ అందించడమే తమ లక్ష్యమని, సిబ్బంది అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. అనంతరం ప్రజల నుంచి 12 సమస్యలు వచ్చాయి. సమస్యలపై ఉన్నతాధికారులకు నివేదిక పంపి పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో రైతులు, ట్రాన్స్‌కో సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలతో భవితకు బాట



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ కోటేశ్వరయ్య

పుత్తూరు: ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదల, కృషితో దానిని అందుకోవాలని స్థానిక ఎస్‌ఆర్‌ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కోటేశ్వరయ్య పిలుపునిచ్చారు. బుధవారం కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ, విద్యార్థి దశలో నిర్దేశించుకునే లక్ష్యాలే భవితకు బాటలు వేస్తాయన్నారు. ప్రభుత్వం ఇటీవల డిగ్రీ విద్యావ్యవస్థలో పలు మార్పులను తీసుకొచ్చిందని దీనికి అనుగుణంగా విద్యార్థులు తమ శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వీరయ్య, అధ్యాపకులు సుజన, నరసింహులు, వాణిశ్రీ, పద్మావతి, నాగేశ్వరరావు, తరుమలయ్య, రఘు, గంగయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి



ప్రైవేట్ క్లినిక్‌ను తనిఖీ చేస్తున్న టాస్క్‌ఫోర్స్ సభ్యులు

నగరి: ఆర్‌ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని జిల్లా వ్యాధినిరోధక, టీకాల అధికారి డాక్టర్ అనుమంతరావ్ స్పష్టం చేశారు. బుధవారం పట్టణంలోని ప్రైవేటు ఆస్పత్రులు, ఆర్‌ఎంపీ క్లినిక్స్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఆ ఆస్పత్రులు, క్లినిక్స్ రికార్డులను, రిజిస్ట్రేషన్ పత్రాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, వారం సమయం ఇస్తున్నామని, ఆపై వచ్చే తనిఖీలో ప్రాథమిక చికిత్స తప్ప ఇతర వైద్యసేవలు చేస్తున్నట్లు తెలిస్తే ఆర్‌ఎంపీల క్లినిక్స్ సీజ్ చేస్తామన్నారు. ప్రైవేటు ఆస్పత్రులు, ఆర్‌ఎంపీ క్లినిక్స్ పర్యవేక్షణకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర టాస్క్‌ఫోర్స్ కమిటీని, మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీని నియమించారన్నారు. తొలుత ప్రాథమిక ఆరోగ్య కేంద్ర టాస్క్‌ఫోర్స్ కమిటీ ప్రతి ప్రైవేటు ఆస్పత్రి, ఆర్‌ఎంపీ క్లినిక్‌ను పరిశీలించి, పొరబాట్లు గుర్తించి, వాటిని సరిచేసుకునేందుకు వారం సమయం ఇస్తుందని, ఆ తరువాత చేసే ఆకస్మిక తనిఖీలో మళ్లీ పొరబాట్లు గుర్తిస్తే మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీలైన వైద్యాధికారి, తహసీల్దార్, సీఐ, వీఆర్‌ఓ, సచివాలయ కార్యదర్శి, స్థానిక ఆరోగ్య కార్యకర్తతో కూడిన బృందం ఆ క్లినిక్‌ను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటుందన్నారు. తనిఖీలో వైద్యాధికారి డాక్టర్ రమేష్‌కుమార్, వైద్యులు డాక్టర్ ఎయిల్ అరసన్, ఎంపీహెచ్‌ఈఓ జనార్ధనం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వేరుశనగ విత్తనాల పంపిణీ



రైతులకు విత్తనాలను పంపిణీ చేస్తున్న వ్యవసాయాధికారులు

శ్రీరంగరాజపురం: వేరుశనగకు ప్రత్యామ్నాయ పంటగా రాష్ట్ర ప్రభుత్వం 80 శాతం రాయితీతో అర్హులైన రైతులకు ఉలవలను అందిస్తుందని మండల వ్యవసాయాధికారి నర్మద అన్నారు. తయ్యూరు సచివాలయంలోని అర్హులైన రైతులకు ఉలవలను అందజేశారు. తయ్యూరు పంచాయతీ సెక్రటరీ జ్యోత్స్న, వ్యవసాయశాఖ సహాయకులు శివకుమార్ పాల్గొన్నారు.

ఇండియన్ బ్యాంక్ – Indian Bank

నగరి శాఖ, నగరి, చిత్తూరు జిల్లా

స్వాధీనత ప్రకటన

APPENDIX - IV (రూల్–8(1)) (స్థిరాస్తుల కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, సెక్షన్ 13(12)లోని [illegible]

1. రుణగ్రహీత: శ్రీమతి వి.అంకమ్మ, ప్రొప్రయిటర్: మోక్ష బ్రిక్స్, భర్త: వేలు గోపాల్ 4-29, [illegible] కండ్రిగ గ్రామం, శ్రీహరిపురం పోస్ట్, విజయపురం మండలం, చిత్తూరు జిల్లా-517586
2. హామీదారు & తనఖాదారు: శ్రీ ఎం.మురళి, తండ్రి: మునిరత్నం నాయుడు, 14-5, [illegible] కండ్రిగ గ్రామం, శ్రీహరిపురం పోస్ట్, విజయపురం మండలం, చిత్తూరు జిల్లా-517586

[illegible] రూ. 14,77,000/- [illegible] తేది.01-06-2024 న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

[illegible] సెక్షన్ 13(4)తో పాటు రూలు 8 మరియు 9 క్రింద [illegible] తేది.30-08-2024 న స్వాధీనతలోనికి తీసుకోవడమైనదని [illegible]

[illegible] రూ.16,82,274/- [illegible] ఇండియన్ బ్యాంక్ [illegible]

[illegible] సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తి వివరములు: SRO శ్రీకాళహస్తిలో 12.06.2019 తేదీ డాక్యుమెంట్ నం-1811/2019 [illegible]

షెడ్యూల్–ఎ : [illegible] 1200.89 [illegible]

షెడ్యూల్–బి : [illegible]

షెడ్యూల్–సి : [illegible] ప్లాట్ నం-503, [illegible] 800చ.అడుగుల [illegible]

హద్దులు: [illegible]

తేది : 30.08.2024 — ప్రదేశం : నగరి

సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, నగరి శాఖ

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR

Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry.9381287629

Real Estate

FLATS FOR SALE

Tirupati Near Vaikuntapuram Arch L.C.Residency, 4th Floor, South Face, 1045 Sft, Full Wood Work. 95427 06554, 73964 78833.

PLOTS FOR SALE

చంద్రగిరిలోని Blue Land Water Park లోపల Tuda అప్రూవల్ లే అవుట్‌లో మొత్తం 235 అంకణాలు Dead end Road కి అమ్మకానికి కలదు. Direct Owner Plots. Cont: 9246991550

WANTED

తిరుపతి ప్రాంతములో కోటి రూపాయలలో ఖాళీ స్థలం లేదా కట్టిన ఇల్లు లేదా షాప్ రూం కావలెను. క్యాష్ నాలుగు రోజులలో ఇవ్వబడును. 9491738415.

Services

ఫింగో ఎంటర్‌ప్రైజెస్ అన్ని రకాల వ్యాపార ప్రాజెక్టులను అందిస్తుంది వ్యక్తిగత, వ్యవసాయ,విద్య DMAస్వాగతం, జీతం+కమీషన్. ✆ 9266809540.

BUSINESS SERVICE

BUSINESS OFFER

ద్వారకాఎంటర్‌ప్రైజెస్‌పేపర్‌ప్లేట్స్ & LED మిషన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం, 9310515624, 8800496710

Wanted

కర్ణాటకవారి నందిని డైరీ ప్రొడక్ట్ (పాలు, పెరుగు,ఐస్‌క్రీంEtc.,)మార్కెటింగ్‌మేనేజర్స్,ఏజెంట్స్ తిరుపతి తిరుమలలోకావలెను.జీ.50వేల-70వేల వరకు.టార్గెట్స్‌ఉంటుంది.7329924999, 9652680922.

JOB VACANCY: MAX PVT. LTD. Age: 18 to 45 yrs, Q:10th to Any Degree, Sal:18000/- to 25000/- (Work from available) ✆8341277370

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు Car Driver కావలెను. సంప్రదించండి తిరుపతి. Cell: 6309753339, 7702883114

ప్రముఖ స్కూల్స్‌లో డ్రిల్ మాస్టర్స్‌గా పని చేయుటకు అమ్మాయిలు మరియు అబ్బాయిలు కావలెను.అర్హత.డిగ్రీ,PG,NCC, PET ఎదైన వుండాలి. Contact : 9848499240.

మీ ఇంటివద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి న్యూ రికార్డ్స్ రాయటం స్త్రీ పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం 12,000/-. ఫోన్ : 70756 56208

ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు ఇంటి / వంట పనికి వర్కర్స్/నర్సులు కావలెను.ఫ్రీవసతి+భోజనం జీతం 20K.ఫోన్. 8977639662, 8977639663

కష్టమైన్స్ కావలెనుVIPఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట వారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15-40 వేలు, ఫ్రీ రూమ్+భోజనం.HYD. 8317512135.

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/- అదనపు లైనుకు : రూ. 90/- ప్రతి ప్రకటనపై G.S.T 5% అదనం

Contact 9705444178 9951602970

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని పరిశీలించిన పిదప ప్రత్యుత్తరమివ్వాలి [illegible]